18 వసంతాల
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

ఆదివారం 15 సెప్టెంబర్ 2024 : పేజీలు 8




- : లోపలి పేజీల్లో : -

ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి
కలెక్టర్ శివశంకర్ లోతేటి .. 6లో

అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథుని కళ్యాణం
వార్త 8లో

రాహుల్ వ్యాఖ్యలు దేశ ప్రతిష్టకు దెబ్బ
పోతుగుంట రమేష్ .. 8లో

ప్రజా పక్ష నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా
వార్త 4లో

ఆ పాఠశాలలో విద్యార్థులచే వెట్టి చాకిరి
వార్త 8లో

# చిట్వేలి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఓపి సేవలు బంద్




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండవలసిన సేవలు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వైద్య సిబ్బంది రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఓపి సేవలు నిలిపివేశారు పీహెచ్సీ వైద్యులు రూరల్ ఏరియాలో మూడు సంవత్సరాల పని చేస్తే వారికి ఉన్నత విద్యకు వెళ్లే దానికి పీజీ కోర్సులకు 30 శాతం ఉండే కోటాను 15కు తగ్గించడం నాని క్లిని కల్ వారికి 50 నుండి 30శాతం తగ్గించ డంతో నిరసనగా అత్యవసర సేవలకు మినహాయింపు ఇస్తూ అందుబాటులో ఉంటున్నామని వైద్యులు తెలిపారు ఆదివారం చలో విజయవాడ కార్య క్రమానికి వెళ్లడం సోమవారం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపడతామని, మంగళ వారం ప్రభుత్వం తమ సమస్యలపై స్పందిం చ కుంటే నిరవధిక నిరాహార దీక్షను చేపడతామి ఆయన తెలియజేశారు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలకు తాము బాధ్యులముకామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ అన్సారి సల్మా వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది






# కొత్త మెడికల్ కాలేజీలపై చంద్రబాబు నిర్ణయం మార్చుకోవాలి

### ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలపై సీఎం చంద్రబాబు ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకుండా ప్రైవేటీకరిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరంగా ఉద్యమిస్తామని ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డి హెచ్చరించారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను రాష్ట్ర ప్రభుత్వం దూరం చేస్తూ వారికి తీరని అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. పోరుమామిళ్ల వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో నాయకులతో చర్చిస్తూ వైద్య విద్యను విద్యార్థులకు మరింత చేరువ చేసేందుకు వైఎస్ జగన్ ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టి అందులో ఐదు కాలేజీలను గత ఏడాది ప్రారంభించారని,ఈ విద్యా సంవత్సరంలో మరో ఐదు కాలేజీల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ జపం చేస్తూ వాటితో పాటు మిగిలిన వాటికీ మంగళం పాడుతుందని విమర్శించారు. కొత్త మెడికల్ కాలేజీలను మొత్తం ప్రైవేటు పరం చేసేందుకే చంద్రబాబు ప్రణాళికలు రచిస్తున్నారని పేర్కొన్నారు. అందుకే నిర్మాణాలను ఆపేయడం తో పాటు పులివెందుల మెడికల్ కాలేజీకు మంజూరైన 50 సీట్లూ వద్దంటూ లేఖ రాశారన్నారు. ఇంకా నేరస్తుడితో రాజకీయామా అంటూ జగన్ ను ఉద్దేశిస్తూ సీఎం చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో చంద్రబాబును మించిన నేరస్తుడు లేడన్నారు. వరద సహాయచర్యల విషయంలో సీఎం ఘోరంగా విఫలమయ్యాడని దీని నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఆయన డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.

# చిన్నమ్మ ఆరోపణల్లో వాస్తవం లేదు డిప్యూటీ డిఎంహెచ్‌వో చిన్నికృష్ణ



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: రిమ్స్ లో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్న నాబోతు చిన్నమ్మ తన పై చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చిన్నికృష్ణ అన్నారు. శనివారం నగరంలోని క్రిష్టియన్ లైన్ లో ఉన్న ఓ ప్రయివేటు క్లీనిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను కమలాపురం లో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసినప్పుడు చిన్నమ్మ పరిచయం అయిందని చెప్పారు. ఆమెకు అనేక సార్లు తాను ఆర్థికంగా సహకారం అందించానని చెప్పారు. తన మంచి తతాన్ని ఆసరాగా చేసుకొని బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతోందని వాపోయారు. అంతే కాకుండా తనను పెళ్లి చేసుకోవాలని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని చెప్పారు. తనకు భార్య పిల్లలు ఉన్నారని వారి ద్రోహం చేయడం పద్ధతి కాదని చెప్పానని చెప్పినప్పటికీ తన పరువు ప్రతిష్టలు దెబ్బతినే విధంగా వ్యవహరించడం తగని ఆవేదన వ్యక్తంచేశారు.

# వివిధ నమూనాల చిత్ర ప్రదర్శన



వేంపల్లె, మేజర్‌న్యూస్: హింది దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు హరినాథ్, లత, పర్వీన్ ల ఆధ్వర్యంలో విధ్యార్థులు వివిధ నమూనాల చిత్ర ప్రదర్శనలు చేశారు. అలాగే హిందీ దినోత్సవంపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. హిందీ భాషపై పట్టు సాధించేందుకు విధ్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అంతేకాకుండా డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ ను హెచ్‌ఎం శివమునెమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

# సిఐటియుకు సంబంధం లేని వ్యక్తులను సిఐటియు సంఘానికి ఆపాదించ కూడదు




జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: జమ్మలమడుగు సిఐటియు అధ్యక్షుడు జి. ఏసుదాసు. కార్యదర్శి దాసరి విజయ్ సంయుక్త ప్రకటనలో వారు మాట్లాడుతూ సిఐటియు అన్ని వర్గాల కార్మికులను కలుపుకొని ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తుంది వీటికి ఆకర్షితులైన అన్ని రంగాల కార్మికులు సిఐటియులో చేరుతున్నారు సంఘం అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది దుర్మార్గులు సంఘం పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ అంశం పైన కఠిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. సెప్టెంబర్ 12న పత్రికా ప్రకటనలో వచ్చిన సిఐటియు నుండి. కొంతమంది కార్మికులు ఏఐటీయూసీ లోకి వచ్చారని. ఆ సంఘ నాయకులు మిడుతూరు ప్రసాద్. సిరివెళ్ల లక్ష్మీనారాయణ ప్రకటన ఇచ్చారు. మా సంఘానికి సంబంధం లేని వ్యక్తులను సిఐటియుకు ఆపాదించడం నీతిమాలిన ప్రకటనగా భావిస్తున్నామని వారు తెలిపారు. గతంలో ఇలానే సిరివెళ్ల లక్ష్మీనారాయణ అనే వ్యక్తి కొంతమంది వర్కర్లను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడ్డాడు. వసుళ్ల ఒత్తిడి ఎక్కువ కావడంతో వీరి బెదిరింపులు వర్కర్లు తాళలేక జమ్మలమడుగు పోలీస్ స్టేషన్లో సదరు వర్కర్లు కంప్లైంట్ చేయగా పోలీసు వారు కేసు కట్టి ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఇలాంటి వ్యక్తులను సంఘం నుంచి తీసేయకుండా సంఘంలోని కార్మికులకు నాయకుడిగా పెట్టడం అంటే. కంచె చేను మేసింది అన్నట్టుగా ఉంటుందని వీరి వ్యవహారం అన్నారు. ఇలాంటి వారిని సంఘంలో కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. ప్రసాదు. లక్ష్మీనారాయణ. సంఘాల మధ్య ఘర్షణలు ప్రేరేపించే విధంగా వీరి తీరు ఉందని వారు మండిపడ్డారు. నాయకులు అనే వారు కార్మికులకు అండగా ఉండాలి కానీ కార్మికుల రక్త మాంసాలు పీక్కు తినేలా వీరి వ్యవహారం ఉందిఅని వారు అన్నారు. అంగన్వాడికి సంబంధించిన ఏ వర్కర్ అయినా. స్థానిక సమస్యల కారణంగా కొద్ది రోజులకు ఇల్లు మారాలి అనుకుంటే వీరి పర్మిషన్ కంఎల్సరీ లేకుంటే సంబంధిత అధికారులకు లెటర్లు పెడతారు కొద్ది రోజులకు ఎందుకులే సమస్యలు అనుకుంటే తప్పకుండా వీరి చేతులు తడపాల్సిందే. సిఐటియుగా వర్కర్లకు కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాం. సిరివెళ్ల లక్ష్మీనారాయణ. ఈన అనుచరులు మరో ముగ్గురు వర్కర్లను బెదిరించి అక్రమంగా లక్షల రూపాయలు వసూలు చేసిన డబ్బులను పోలీసుల ద్వారా మీకు. డబ్బు ఇప్పించేందుకు సిఐటియు నాయకులు సిద్ధంగా ఉన్నాం అని వారు వర్కర్లకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కరిముల్లా. మహమ్మద్. పాల్గొన్నారు

# వరద బాధితులకు చీరలు పంపిణీ చేయడం హర్షణీయం

### ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చెన్నూరు మండల ప్రధాన కార్యదర్శి వీరనారాయణ



చెన్నూరు, మేజర్‌న్యూస్: విజయవాడలోని రాజీవ్ నగర్ వరద బాధితులకు చెన్నూరు మండలం కొక్కిరాయపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తున్న సి. హేమలత చీరల పంపిణీ కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయమని ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చెన్నూరు మండల ప్రధాన కార్యదర్శి వీరనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదతో నష్టపోయిన వారిని తన వంతు సహాయంతో ఆదుకోవాలనే ఆలోచనతో ముందుకు రావడం సంతోషించ దగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయుల కేవలం పాఠశాలలోనే కాకుండా పాఠశాల బయట సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని వారికీ తాము కూడా అండగా ఉన్నామని అధైర్య పడవద్దని భరోసా ఇచ్చి తన వంతు సాయంగా చీరలు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు.

# వర్కింగ్ చైర్మన్‌గా అక్రమ్ నియామకం



పులివెందుల,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ సంబంధించి ఆల్ ఇండి యా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ సిరాజుద్దీన్ మరియు సోదరుడు హనీఫ్‌లు వర్కింగ్ చైర్మన్గా నియమిం చినందుకు అక్రమ్ మరియు వారి తండ్రి మహబూబ్ పీరా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్రమ్ మాట్లాడుతూ ప్రజల పక్షాన నీతికి నిజాయితీకి నిలబడి తనపై ఎంతో నమ్మకాన్ని ఉంచి ఇచ్చిన పదవికి అన్ని విధాల న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని, ఏదైనా ప్రజలకు సమస్య తలెత్తితే తమ దృష్టికి వస్తే ముందుండి పోరాడుతానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# శ్రీ రంగనాథ స్వామి నూలు పూజ ఉత్సవాల్లో పుర ప్రముఖులు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శనివారం నూలు పూజ ఉత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ డా.. వల్లేపు వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ,వైసిపి పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి,మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి , దేవస్థాన చైర్మన్ సుధీకర్ రెడ్డి ,బ్యాటరీ ప్రసాద్, లు హాజరై రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వాహకులు భక్తులు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారాపుర వెంకటేశ్వర స్వామి వార్షిక పవిత్రోత్సవాలు




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగులో వెలసిన శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి వార్షిక పవిత్రోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎంతో మహిమగలదని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మనోహర్ స్వామి, రాజేష్ స్వామి మాట్లాడుతూ... దేవాలయంలో దేవునికి మరియు ఆలయాన్ని సందర్శించే భక్తులకు సంభవించే కొన్ని కారణాలకు పరిహారంగా ఈ పవిత్ర ఉత్సవాలు జరుపుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ ప్రధాన అధికారి మోహన్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవినాయక స్వామి వారి కళ్యాణం

- పుష్పపల్లకిలో ఊరేగిన విఘ్నేశ్వరుడు
- భక్తులు, ప్రజలకు పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం స్థానిక నీరుగట్టు వారిపల్లె, రాంరెడ్డి లే ఔట్ నందు గల వరసిద్ధి వినా యక స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండు గగా స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున స్వామి వారి భక్తులు, స్థానిక ప్రజల హాజరై కృపా కటాక్షానికి పాత్రలయ్యారు. ఆలయ కమిటీ భక్తులందరికీ తీర్థప్రసా దాలు అంద జేసింది. సిద్ధిబుద్ధి సమేత శ్రీవరసిద్ధి వినాయక స్వామి కళ్యాణ మహొత్సవంలో భాగంగా మహిళలచే పసుపు, కుంకుమ, గాజులు, పసు పు దారం అందజేశారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆలయం లో ఈనెల 6వ తేది నుండి 15వ తేది వరకు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి సాంస్కృ తిక కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం మూడు లడ్డులు మూడు టెంకా యలు వేలం నిర్వహించారు. ఇందులో స్వామివారి లడ్డులు వీరభద్రా రెడ్డి రూ.19 వేలకు, టేకురి వెంకటరమణ 7వేల రూపాయలు, మోడెం వెంకటరమణ 6300 రూపాయలకు దక్కించుకొన్నారు. అనంత రం కోలాటం నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్య క్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. దాతలు భక్తులకు మజ్జిగ పంపిణి చేశా రు. సాయంత్రం పుష్పపల్లకిలో స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవం గా కొనసాగింది. ప్రత్యేకంగా అలంకరించిన విద్యుత్ దీపాలు, మంగళ వాయి ద్యాలు బ్యాండు మేళాలు నడుమ స్వామి వారి పుష్పపల్లకి ఊరేగింపు ముందుకు సాగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు, స్వామి వారి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితులలో హెల్పింగ్ మైండ్స్ సేవలు అమోఘం

- భారత సేవారత్న అవార్డ్ అందుకున్న అబూబక్కర్ సిద్ధిక్




మదనపల్లె,మేజర్ న్యూస్ : బెంగ ళూరులోని జక్కుర్, బి.ఆర్. అంబేద్కర్ భవన్ నందు సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా నాలుగు రాష్ట్రా ల్లో గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలను గుర్తించి జాతీయ అవార్డులు ప్రదానం చేశారు. ఈ నేపథ్యంలో మదనపల్లి ముఖ్య కేంద్రంగా ఫుడ్ బ్యాంక్స్, సానిటరీ ప్యాడ్ బ్యాంక్,ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్, క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు, ఉచిత రక్తవర్గీకరణ, రక్తదాన శిబిరాలు, అనాథ మృతదేహాల అంత్యక్రియలు, కరోనా విపత్కర పరిస్థితుల్లో నిస్వార్థపు సేవలు,కరోనా మృతదేహాల అంత్యక్రియలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలకుగాను సోమలరాజు ఫౌండేషన్ వారు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్‌ను శాలువ కప్పి,ప్రశంసా పత్రంతోపాటు విశిష్ట గౌరవ జాతీయ భారత సేవా రత్న అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భం గా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ హెల్పింగ్ మైండ్స్ సభ్యుల అందరి కృషి వల్లే సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామని,అవార్డ్ రావడం మరింత బాధ్యత పెంచిందని, తమ సేవలను గుర్తించి భారత సేవారత్న అవార్డు ప్రదానం చేసిన సోమల రాజు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమం లో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, నవీన్, సుకుమార్ పాల్గొన్నారు.

# 17 నుంచి మన్నూరు మాతమ్మగుడిలో టీటీడీ ధార్మిక కార్యక్రమాలు

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ తిరుమల తిరుపతి దేవస్థాన ములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో మన్నూరు గ్రామ అరుంధతివాడలో గల మాతమ్మ గుడిలో మంగళవారం నుండి 5 రోజుల పాటు సాయంత్రం 6:30 గంటల నుండి ధార్మిక కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ పి. గోపి బాబు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా ధర్మాచార్యులు గంగనపల్లి వెంకట రమణ చే మంగళ, బుధ, గురువారాలలో రామాయణం, మహాభారతం, భగవ ద్గీతల పైన ధార్మికోపన్యాసం, అనంతరం స్థానిక భక్తులచే భజన కార్య క్రమం ఉంటుందన్నారు. శుక్రవారం స్థానిక మహిళలచే అమ్మవారికి కుంకు మార్చన కార్యక్రమం, శనివారం భజన కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కావున భక్తులు విరివిగా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆప్కాస్ సిబ్బంది బాధలు ప్రభుత్వానికి పట్టవా..?

భిక్షమెత్తి వినూత్న నిరసన




మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లి ప్రభు త్వ సర్వజన భోదన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బంది 26 మందికి పెండింగులో ఉన్న వేత నాలు తక్షణమే చెల్లించాలని ఏఐ టీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు శనివారానికి 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రి సూపరిం టెండెంట్ ఆప్కాస్ సిబ్బంది పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకనే ఈరోజు బిక్షం అడుక్కొని తినాల్సి వస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ నాయకులు పట్టణ కార్యదర్శి తిరుమల, సాంబశివ, కృష్ణప్ప, దేవా, మురళి, మేస్త్రి, సుబ్ర మణ్యం, మృదుల, మాధవి, రేవతి, తులసి, ప్రభావతి, అమ్మ ఉష, చంద్రిక, హరికృష్ణ పాల్గొన్నారు.

# నేడు శాఖాహార మహార్యాలీని జయప్రదం చేయండి




మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లెలో ఆదివారం నిర్వహించే శాఖాహార మహార్యాలీని జయ ప్ర దం చేయాలంటూ పిరమిడ్ మాస్టర్స్ పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెం ట్ (పీఎస్ఎస్ఎమ్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట, అతిరథ మహారధులు హాజరవుతున్నట్లు తెలి పారు. మాంసా హారులను శాఖాహారులుగా తీర్చిదిద్ది ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. శాఖాహారంతో రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. జ్ఞానం, జ్ఞాపక శక్తి పెరిగి జబ్బులు నాశనమవుతాయన్నారు. ర్యాలీ అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి శాఖాహారులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలంటూ మాస్టర్స్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్స్ డాక్టర్ ఏవీ సుబ్బారెడ్డి, చలపతి, శివ నాగకృష్ణ, మల్లీశ్వరీ, వీరన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ మనవత ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా మని సమస్త చైర్మన్ కీర్తి పాటి, ప్రసాద్ వర్మ తెలిపారు. శనివారం రైల్వే కోడూరు మండలంలోని జెంగిటివారి పల్లికి వెళ్లే దారిలో ఉన్న శ్రీ వేణు గోపాలస్వామి ఆలయ సత్రంలో మానవత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన వత ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను రూపొందిస్తు న్నామని తెలిపారు. అందరి సహకారంతో. ముందుకు పోతామని తెలిపారు. మానవత సభ్యత్వాలు తీసుకొని సమాజంకు మంచి పనులు చేయించాలని పేద విద్యార్థులను చదివించడం వంటి కార్యక్రమాలు చేపట్టడానికి అందరూ ముందుకు రావాలన్నారు. మానవత వ్యవస్థాపకులు ఎన్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మానవత పర్యావరణ పరిరక్షణ ఉచిత వైద్య శిబిరాలు నైతిక విలువలు బోధన రక్తదాన శిబిరాలు శాంతి ర్యాలీలు నిర్వహణ ఆత్మీయ సహకారం ప్రతిభ పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్నామని తెలి పారు. కార్యక్రమంలో చెందిన ఎన్, సహదేవరెడ్డి. రామానుజుల రెడ్డి. ఏ. శ్రీనివాసులు. పి, నాగేంద్ర. పి ఉదయ శంకర్ రెడ్డి. ఎం, చంద్రమోహన్ రాజు. వెంకటరమణ. ఎం, కోటేశ్వరరావు. ఏ, చంగల్‌రాజు. జి, ఆదినారా యణ రెడ్డి. డి, చంద్ర శేఖర్. నిరంజన్ బాబు. పుల్లంరాజు. ఆర్ చంగల్ రెడ్డి. ఎన్ శివరాజు. వేణుగోపాలస్వామి ఆలయ సభ్యులు పాల నరసిం హులు. ఈ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వెలగచర్ల గ్రామంలో బలిజల సమావేశం




పెనగలూరు, మేజర్ న్యూస్ పెనగలూరు మండల పరిధిలోని కొండూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన వెలగచర్ల గ్రామం నందు శని వారం నాడు సాయంకాలం సమయమున 3 గంటల 30 నిమిషాలకు రాష్ట్ర కార్యదర్శి అనంత రాయల్ నీలి ఈశ్వరయ్య ఇరువురి ఆదేశాల మేరకు పెనగలూరు మండలం బలిజసైన మండల అధ్యక్షుడు దాది మహేష్ రాయల్ ఆధ్వర్యంలో కాపుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్య క్రమం ముఖ్య ఉద్దేశం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ ఎటు వంటి సమస్యనైనా చాకచక్యంగా పరిష్కరించి మండల పరిధిలోని ప్రజలకు అండగా నిలిచాలని అదేవిధంగా అందరిలోనూ కలసికట్టుగా ఐక్యమత్యంతో కలిసి మెలిగే ఆత్మీయ భావనలు పొందుపరచుకోవాలని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాది మహేష్ రాయల్ రాష్ట్ర కార్యదర్శి అనంతరాయల్ చెప్పడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దండు నర సింహ కోడూరు మండల అధ్యక్షుడు రాజయ్య నియోజకవర్గం ఉపా ధ్యక్షుడు పసుపులేటి సుబ్బయ్య పుల్లంపేట గ్రామపంచాయతీ అధ్యక్షుడు గంధం నాగరాజా వత్తలూరు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు సిద్ధవటం సుబ్రహ్మణ్యం స్థానిక మండల పరిధిలోని పలు పంచాయతీల గ్రామ ప్రజలు వెలగచర్ల గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

# రాజీమార్గమే రాజమార్గం



లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ క్షణికా వేశంలో గొడవలు పడకుండా చిన్న చిన్న విషయాలు రాజీ పడడ మే రాజమార్గమని లక్కిరెడ్డి పల్లె సివిల్ జడ్జీ షేక్ ఫైజాన్నిసా పేర్కొ న్నారు. శనివారం లక్కిరెడ్డి పల్లె కోర్టు నందు జాతీయ లోక్ అదా లత్ నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పరిస్కారం కాని సివిల్ కేసులు బ్యాంకార్ల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించని మొండిబకాయిల లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. 58 కేసులుగాను 3,85,800 రూపా యాలు కేసులు సమస్యలు పరి స్కారం అయినట్లు తెలి పారు. కార్యక్రమంలో న్యాయ వాదులు ఎం.ఎల్ .రామచంద్రారెడ్డి, రెడ్డెన్న, చెన్నక్రిష్ణయ్య, పోలీసు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పేరు మార్పు

నేను, షేక్ షకిలా బేగం W/O షేక్ సాహెబ్ పీర్ ఇంటి నంబర్ 11/24, ఆడపూర్ గ్రామం, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా. భవిష్యత్ ప్రయోజనాల కోసం నా పేరును షేక్ షకీలా బేగంగా మార్చుకున్నాను.

## ప్రజాపక్ష నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసలు సిసలైన ప్రజా నాయకుడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు పిలుపుమేరకు షాజహాన్ బాషా వారం రోజులు పాటు శ్రమించి 50 లక్షల రూపాయలు విలువైన నిత్యవసర సరుకులు, గ్యాస్ స్టవ్లులు, బట్టలు మూడు లారీలలో తరలించి వరద బాధితులను ఆదుకోవ డం జరిగిందని మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశంసించారు. శనివారం పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ కూడలిలో జెసిబి వేణు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ రంగస్వామి నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతబోలు సుధాకర్,గంగారపు రామ్మూర్తి నాయుడు, పెరవల్లి మధు,పట్టణ ఉపాధ్యక్షుడు యర్రబల్లి వెంకట రమణారెడ్డి, నవీన్ చౌదరి, తమ్మిశెట్టి రామకృష్ణ, జీవీ నాయుడు, మేస్త్రి శ్రీనివాసులు, జేవి రమణ,రాయచోటి శశి కుమార్, చిప్పిలి చెంద్రాయుడు, మాజీ కౌన్సిలర్లు రాధా,పులి మహాలక్ష్మి, టీఎన్ఎస్ఎఫ్ ప్రభాకర్,శ్రీరామ వినోద్, డబ్బిగాళ్ల భాస్కర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనులపండుగలా గణేషుడి నిమజ్జనం

**- లడ్డును రూ.38 వేలకు దక్కించుకున్న స్వర్గీయ తిలక్ మిత్రులు**



మదనపల్లెటౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాయివిద్యా నికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విఘ్నేశ్వరుడు గంగమ్మ ఒడికి చేరా డు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని హైస్కూల్ ప్రాగణంలో వినాయకుడి ప్రతిమను ప్రతిష్టించి 8 రోజులుపాటు నిత్యపూజలు నిర్వ హించారు. శనివారం పాఠ శాల ప్రాంగణంలో కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు పర్యవేక్షణలో విద్యార్థులు సమిష్టిగా పుట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి, ఆధ్యాత్మిక విలువ లకు, దైవభక్తికి అద్దంపట్టారు. స్వామివారి లడ్డు వేలంపాట నిర్వహించగా సాయి విద్యా నికేతన్ హైస్కూల్ చదివి గత ఏడాది మృతి చెందిన అనుమల తిలక్ జ్ఞాపకార్థం మిత్రుడు హర్షరెడ్డి, కార్తిక్, పవన్ పాపానాయుడు లడ్డు వేలంలో పాల్గొని రూ.38 వేలకు దక్కించు కొని తమ మిత్రుడిపై అభిమానాన్ని చాటుకొన్నారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సన్మానించారు. అనంతరం దేవుడి నిమజ్జన ఊరేగింపు పాఠశాల నుండి తట్టివారిపల్లి చెరువు వరకు ప్రదర్శనగా వెళ్లి నిమర్జన కార్య క్రమం పూర్తి చేశారు. కార్యక్రమంలో సాయి విద్యానికేత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం రమ్య, లక్ష్మీ, చాముండేశ్వరీ, ప్రవల్లిక, శ్రీదేవి, పుష్ప, హైమావతి, మంజుల, ఎం.రెడ్డెప్ప, మహబూబ్ బాషా, ప్రతాప్, బిలాల్, రఘు, చాందిని, రేష్మ పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని నిమజ్జనం



లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ వినాయక చవితి సందర్భంగా మండ లంలో 8 రోజులుగా ఘననాదునికి పూజలు నిర్వహించారు. శనివారం అయప్ప గురు స్వామి వెంకటరమణ కుటుంబ సభ్యులు లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద గణనాదునికి ఘనంగా పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. లక్కిరెడ్డిపల్లె, గాండ్లపల్లె, గంగనపల్లి, సోములవాండ్లపల్లె గ్రామాలల్లో వినాయకుని నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.

## ఉపాధ్యాయులు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే




రాజంపేట, మేజర్ న్యూస్: బలిజ ఉపాధ్యాయులు అన్ని రంగాల్లో రాణించాలని తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు అన్నారు. తిరుపతిలో బలిజ విద్యాసంస్థల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం పొందిన బలిజ ఉపాధ్యాయులను సన్మానించారు అలాగే రాజంపేట కి చెందిన గీతాంజలి రమణ ఉండగా. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన పలువురు ఉత్తమ ఉపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బలిజలు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని ఆయన కోరారు.

## మిట్స్ విద్యార్థినీలకు ఏఐసీటీఈ మెరిట్ స్కాలర్‌షిప్స్

**- అభినందించిన కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి**



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదన పల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ చదువుతున్న 117 మంది విద్యార్థినిలకు ఏఐసీటీఈ మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొంది నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ చదువు కోవా లనే ఆలోచన, తెలివితేటలు ఉండి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరమవుతున్న అమ్మాయిలకు ఏఐసీటీఈ స్కాలర్‌షిప్ పేరిట భరోసా కల్పిస్తోందని, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) న్యూఢిల్లీ వారు ఇంజినీరింగ్ చదువుతున్న అమ్మాయిల కోసం ప్రగతి పేరుతో స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చేసిందన్నారు. ఎంపికయిన విద్యార్థులకు ఒక్కొక్క రికి రూ.50 వేల చొప్పున అందించినట్లు ఆయన తెలిపారు. స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మెరిట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్‌బాషా, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి అభినందనలు తెలియజేశారు.

## క్రీడా ఆణిముత్యాలు వినయ్ కుమార్, దర్శన్ రాజు

**- మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, రాటకొండ గురు ప్రసాద్**



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్ర టి 20 క్రికెట్ టీంకు ఎంపికైన కే. వినయ్ కుమార్, వల్లాల దర్శన్ రాజును మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ అభినందించారు.శనివారం ఈ క్రీడాకారులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, గురుప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. రామ సముద్రం మండలం, తిరుమలరెడ్డిపల్లికి చెందిన వల్లాల దర్శన్‌రాజు, వినయ్ కుమార్ టి20 ఆంధ్ర టీం తరఫున ఆడేందుకు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నెల 16న నేపాల్ దేశంలో జరిగే క్రికెట్ పోటీల్లో ఈ ఇద్దరు క్రీడాకారులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరఫున ఆడనున్నారు. ఈ సందర్భంగా తిప్పారెడ్డి మాట్లాడుతూ టి 20 క్రికెట్‌ఆటలో టెక్నిక్ చూపాలన్నారు. బ్యాట్స్ మెన్ బౌలరుని, బౌలర్ బ్యాట్స్ మెన్‌ను లక్ష్యంగా ఆడాలన్నారు.

## రెండు లక్షల 20 వేలకు లడ్డు దక్కించుకున్న నీలపూజ రుద్రాచారి



పెనగలూరు, మేజర్ న్యూస్ పెనగలూరు మండలంలోని కొత్త పల్లి గ్రామం నందు శ్రీ సిద్ధి వినాయక మహొత్సవ కార్యక్రమం ముమ్మ రంగా జరిగింది. అలాగే శ్రీసిద్ధి వినాయకుని లడ్డు ప్రసాదాన్ని కొత్తపల్లి గ్రామానికి చెందిన నీలపూజ రుద్రాచారి వారి కుమారులు నీలపూజి హరికృష్ణ, శివ కృష్ణ లు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని రెండు లక్షల ఇరవై వేల రూపాయలు లడ్డు పాడడం విశేషం, మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మునుపెన్నడు జరగని విధంగా వినాయక చవితి పండుగను జరపడం జరిగింది, ఈ సంవత్సరం మునిపెన్నడు లేని విధంగా ఈ సంవత్సరం అత్యధి కంగా రెండు లక్షల ఇరవై వేల రూపాయలు లడ్డు పాట పాడటం జరిగింది.

## టీడీపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా, యువ జన, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి సోమవారం ప్రారం బోత్సవానికి హాజరు కాను న్నట్లు టీడీపీ మండల యువ నాయకులు మాజీ ఎంపీటీసీ మదన్‌మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుంచే కార్యాలయ ఆవరణ మొత్తం అలంకరించారు. కార్యాలయ ప్రారం భోత్సవ అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలి పారు. బహిరంగ సభ ఏర్పాట్లను సి.ఐ. వెంకట కొండారెడ్డి, ఎస్.ఐ. రవీం ద్ర బాబు పరిశీలించారు. ఈ బహిరంగసభకు మండలంలోని అన్ని గ్రా మాల నుంచి టీడీపీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తులో పాల్గొని గ్రామాల సమస్యలు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి తెలియజేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు సురేష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, టీడీపీ నాయకులు ఆరీఫుల్లా, కొనం పేట సర్పంచ్ లక్ష్మీ నారా యణ, మాజీ ఎంపిటిసి గోవిందు వెంకటేష్, దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు ఓబులేసు, కావలి ఆంజనేయులు, సిద్ధక వెంకట రామిరెడ్డి, దేవానంద రెడ్డి, యాగంటి సుధీర్, మూగివెంకట రమణ, విశ్వ నాథ, మల్లి, నసురుద్దీన్, బషీర్, జయ చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

## విద్యే అసలైన ఆస్తి

**తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులదే**
**ఉన్నత విద్యకు ఇంటర్మీడియట్ కీలకం**
**విద్యార్థులకు అండగా తల్లిదండ్రులు నిలవాలి**

**కరస్పాండెంట్ నూకల శ్రీరాములు**



పుల్లంపేట, మేజర్ న్యూస్ అసలైన ఆస్తి విద్యలోనే ఉం టుందని, విద్యలో ప్రావిణ్యం సంపాదిస్తే ప్రపంచాన్ని జయించ వచ్చని, ఉన్నత విద్యకు ఇంటర్మీడియట్ కీలకంగా ఉంటుందని, విద్యార్థులకు ధైర్యంగా తల్లిదండ్రుల అండగా నిలవాలని ఎస్ బి వి డి విద్యాసంస్థల కరస్పాండెంట్ నూకల శ్రీరాములు తెలియజేశారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాల నందు తల్లిదండ్రుల సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పుడే తల్లిదండ్రులు సంతోషిస్తారని, ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని ఆయన తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ బాలాజీ రాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ప్రతి విద్యార్థికి కీలకమని, సరైన ప్రణాళికలతో, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళితే అద్భుతాలు సాధించగలుగుతారని, తెలియజేశారు. వీఎన్ ప్రైడ్ అధినేత ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్య జ్ఞానంతో పాటు భవిష్యత్తును నిర్ణయిస్తుం దని, అలాంటి భవిష్యత్తు కావాలంటే ప్రతి విద్యార్థి లక్ష్యం తప్పకుండా విద్యా బుద్ధులు నేర్చుకోవాలని తెలియజేశారు.

# యువత ఉజ్వల భవిష్యత్తు బాధ్యత మనందరిదే

## మెడికల్ యాజమాన్యాలు సహకరించాలి
## ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించొద్దు
## ఎస్పీ హర్షవర్ధన్ రాజు






కడప క్రైమ్,మేజర్‌న్యూస్ :జిల్లాలో గంజాయి విక్రయాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాడులు ముమ్మరంగా చేయడంతో గంజాయికి వ్యసనానికి అలవాటు పడ్డ యువత ఇతర ప్రత్యామ్నాయ మార్గాలలో భాగంగా మత్తు కలిగే మందుల కోసం మెడికల్ షాప్ లకు వచ్చే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించవద్దని జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు మెడికల్ షాప్ నిర్వాహకులకు సూచించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ వారికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ సమాజంలో మార్పు వచ్చిందని, మనం సమష్టిగా చర్యలు తీసుకొని డ్రగ్ రహిత సమాజంగా చేయాల్సిన తరుణం ఆసన్నమైందని పేర్కొన్నారు. మత్తు పదార్ధాలు వల్ల కలిగే అనర్ధాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో యువతకు కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని ఎస్.పి తెలిపారు. సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మెడికల్ షాప్‌లకు వచ్చి మత్తు కలిగించే మందుల కోసం ఎవరైనా వస్తే అలాంటి వారి సమాచారాన్ని పోలీసు శాఖకు తెలియచేయాలని సూచించారు. వారిని తిరిగి మాములు వ్యక్తులుగా తీర్చిద్దిందుకు పోలీస్‌శాఖ తన వంతు కృషి చేస్తుందని ఎస్.పి వివరించారు. జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ జి.మాధవి మాట్లాడుతూ నార్కోటిక్స్ ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. వైద్యులు వ్యాధి నయం చేసేందుకు ఉద్దేశించి వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ఉన్న వారికి మాత్రమే మందులు విక్రయించాలని మెడికల్ షాప్ యజమానులకు సూచించారు. ప్రస్తుత సమాజంలో కొన్ని రకాల మందులను యువత దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్.ఎక్స్, ఎన్.ఆర్.ఎక్స్‌ల పేరిట వర్గీకరించి వైద్యులు సిఫారసు చేసే మందులను విక్రయించినపుడు ఎన్ని విక్రయించింది..తేదీ, స్టాంప్ తో సహా రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రిస్క్రిప్షన్ తీసుకువచ్చినా టీనేజ్ వారికి ఎట్టి పరిస్థితిలో ఇవ్వకూడదన్నారు. యువత బాగున్నపుడే దేశ భవిత బాగుంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, యువత మేలుకోరి మనమందరం సమష్టిగా కృషి చేసినపుడే సాధ్యమవుతుందన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ డా. ఆర్. వెంకట రాముడు మాట్లాడుతూ మత్తు పదార్ధాల వల్ల శారీరకంగా, మానసికంగా కలిగే అనర్ధాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. మత్తు పదార్ధాలకు అలవాటు పెద్దవారికి అవి క్రమంగా ప్రాణాంతకంగా పరిణమిస్తాయన్నారు. జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.నరసింహ మూర్తి మాట్లాడుతూ జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు తమను భాగస్వామ్యులను చేస్తూ ఇలాంటి అవగాహన కార్యక్రమం నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. యువత మెడికల్ షాప్ లకు వచ్చి మందులను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని అసోసియేషన్ వారిని అప్రమత్తం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిబంధనల మేరకు నడుచుకునేలా రిటైల్ షాప్ నిర్వాహకులకు తెలియచేస్తామని, పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమం అనంతరం చికిత్స కు ఉద్దేశించిన మందుల దుర్వినియోగం కాకుండా మా వంతు కృషి చేస్తామని కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.వి కృష్ణారావు, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి రమాకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు యు.వెంకట కుమార్, హేమ కుమార్, డి.ఎన్.సి.సి బృందంలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి..!

## గండికోట అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: ఈ నెల 27న గండికోట పర్యాటక కేంద్రంలో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఎలాంటి కొరత లేకుండా.. అన్ని రకాల ఏర్పాట్లను సంసిద్ధం చేసి.. విజయవంతం చేయాలని.జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబందిత అధికారులను ఆదేశించారు.శనివారం గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ మీటింగ్ హాలులో.. గండికోట అభివృద్ధి కమిటీ మెంబర్లతో కలిసి అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి వేడుకలకు సంబంధించి ఏర్పాట్ల విధులను సంబందిత శాఖలకు కేటాయించడం జరిగిందన్నారు. పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా గండికోట పర్యటక కేంద్రంలో అన్ని రకాల కనీస, మౌలిక సదుపాయలను కల్పించాలని అభివృద్ధి కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక కేంద్రం పరిధిలో పర్యాటకులకు విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు, షెల్టర్లు తదితర కనీస సదుపాయాలైన కల్పించాలన్నారు. అలాగే.. పర్యాటక కేంద్రానికి వచ్చే విజిటర్ల అవసరం కోసం అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో ఏటీఎం లను ఏర్పాటు చేయాలన్నారు.ఆర్కియాలజీ,




మైన్స్ శాఖల ఆధ్వర్యంలో గండికోట గార్జ్ కు సంబందించిన జియోలాజికల్ ప్రాశస్త్యాన్ని క్లుప్తంగా వివరించేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చిన్న పిల్లలకు వినోదాన్ని అందించేందుకు గండికోట పరిసరాల్లో ప్లే జోన్ ఏర్పాటు చేయాలన్నారు. గండికోట టూరిజం డెవెలప్మెంట్ కమిటీ నుండి.. టూరిజం మేనేజర్, టికెట్ కౌంటర్ పర్సన్స్, ట్రాఫిక్ మేనేజ్ కోసం, పార్కింగ్ కంట్రోల్ కోసం, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కోసం ఒక నర్సింగ్ క్వాలిఫైడ్ పర్సన్.. ఇలా మొత్తం 9 మంది నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాలన్నీ నీడ్ బేస్డ్ ఎంప్లాయ్మెంట్ మాత్రమే అని శాశ్విత, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాలు కావని అభ్యర్థులు గుర్తించాల్సి ఉంటుందన్నారు.

# ఘనంగా డిగ్రీ కళాశాలలో స్వాగతోత్సవం

## ప్రిన్సిపాల్ వినోద్ కుమార్




కమలాపురం, మేజర్‌న్యూస్ : స్థానిక డిగ్రీ, పీజీ కళాశాల నందు స్వాగతోత్సవం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్న సకల సదుపాయాలను చక్కగా వినియోగించుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని, మీ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని తెలిపారు. సంకల్పం మంచిదైతే విద్యార్థులు ఎంతటి అసాధ్యమైన లక్ష్యాన్నైనా చేరుకోగలరని, ఈ సందర్భంగా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి ఎప్పుడు అధ్యాపకులు సిద్ధంగానే ఉంటారని అన్నారు. అధ్యాపకులు పంచభూతాలు లాగా విద్యార్థులను ఎప్పుడు రక్షిస్తూ ఉంటారని తెలిపారు విద్యార్థులు సీనియర్లు జూనియర్లనే తేడా లేకుండా అందరూ కలిసి ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఉండాలని, కళాశాల పేరు నిలబెట్టాలని అన్నారు. విద్యార్థులు సురేష్ మాట్లాడుతూ మనకు కావలసిన అన్ని సదుపాయాలు కళాశాలలో ఉన్నాయని మనకోసం కరస్పాండెంట్ సివి రాజగోపాల రెడ్డి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు ఉపయోగించుకుంటే ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపోవడానికి మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపకులు బహుమతులను ప్రదానం చేశారు. ఆ తర్వాత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి.

# రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయురాలు




వల్లూరు మేజర్‌న్యూస్ : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు అన్నారు, మండల పరిధిలోని గంగయ్య పల్లి గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సురేష్ బాబు , వ్యాయామ ఉపాధ్యాయురాలు సుశీలమ్మ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 ఎలా లోపు బాలుర బాలికలకు కడప జిల్లా స్థాయిలో జరిగిన సైక్లింగ్ పోటీలలో జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఇంటర్మీడియట్ సెకండియర్ ఎంపీసీ చదువుతున్న డి మమత, బైపీసీ చదువుతున్న ఎస్ పూజిత లు టైం ట్రైలర్లో ను, అలాగే ఎంపీసీ చదువుతున్న పి నిత్య, బైపీసీ చదువుతున్న ఎన్ దివ్య సాయి లు మార్షల్ సైక్లింగ్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు, విద్యార్థులకు చదువు ఎంత అవసరమో ఆటలు అంతే అవసరమని తెలిపారు, క్రీడల ద్వారా మానసిక ఒత్తిడి నుంచి బయటపడవచ్చు అన్నారు, అనంతరం విద్యార్థులను అభినందించారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 132 కేసులు పరిష్కారం

## న్యాయమూర్తి లావణ్య

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయా లోక్ అదాలత్‌లో 132 కేసులు పరిష్కారం అయి నట్లు న్యాయమూర్తి లావణ్య తెలిపారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కేసుల పరి ష్కారం కోసం రాజీమార్గం మేలన్నారు రాజికి వచ్చే కేసులను జాతీయా లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చూపెడుతున్నామన్నారు సివిల్ 14 క్రిమినల్ 93 ఎంసీ 1 ఇతర కేసులు 24 పరిష్కారం అయినట్లు తెలిపారు. ఇందులో రాజికి రాబడిన సివిల్ క్రిమి నల్ కేసులు మాత్రమే పరిష్కారం చేస్తామన్నారు క్షణిక ఆవేశంలో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఓర్పుతో సహనంతో ఉన్నప్పుడు ఏ సమస్య రాదన్నారు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా అన్నాతమ్ములు పొలం గట్లు స్థల వివాదాలు కేసులు వస్తున్నాయని ఈ కేసులను ఊరిలోనే పరిష్కరించుకుంటే ఎలాంటి సమస్య ఉం డదన్నారు స్నేహపూరిత వాతావరణంలో జీవించినప్పుడే అందరూ సుఖశాంతులతో ఉంటారని తెలిపారు జాతీయ లోకదాతుల్లో పరిష్కరించిన కేసులకు సుప్రీంకోర్టులో కూడా తిరిగి ఆపిల్ వేసుకునే అవకాశం ఉన్నదన్నారు ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు రవీంద్ర ప్రసాద్ పుష్పరాజు నారాయణరెడ్డి నాగభూషణం మహేశ్వర్ రెడ్డి ఉదయ్ కిరణ్ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ నందు రోడ్ యాక్సిడెంట్ కేసు పరిష్కారం

కడప, మేజర్‌న్యూస్ : తమకు న్యాయం కావాలని బాధితులు లోక్‌ఆధాలత్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా కోవూరు కృష్ణవేణి మాట్లాడుతూ తన భర్త రోడ్డు యాక్సిడెంట్లో చనిపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగినది. నా కేసు ఎంవిఓపి నంబర్:296/2019, బజాజ్ అలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు జాతీయ లోక్ అదాలత్ నందు వాది తరపున న్యాయవాది ఏ ఆదినారాయణ రెడ్డి, ప్రతి వాది తరపున న్యాయ వాదులు జి.సాయి వంశీకృష్ణ, డి.రాజశేఖర్ రెడ్డి, వి ఆదినారాయణ రెడ్డి సంప్రదింపులు జరిపి 14-09-2024 తేదీన జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో నాకు రూ.1,20,00,000/- పరిష్కరించడం జరిగినది. కావున నేను జి. శ్రీదేవి, అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారికి, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎల్. వెంకటేశ్వరరావుకి, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్




సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.

# వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలి



గోపవరం,మేజర్‌న్యూస్: వ్యవసాయంపై ప్రతి రైతు అవగాహనను పెంపొందించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏడిఏ డాక్టర్ మర్రిపాటి నాగరాజ అన్నారు. డివిజన్ పరిధిలోని సిద్దవటం మండల వ్యవసాయధికారి కార్యాలయము లో శనివారం 10 మంది రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమము సమీ క్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రక్రియ కు నేడే చివరి తేదీ అన్నారు. రైతు ఈ కేవైశి తప్పనిసరి.లేకుంటే ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తి కాదు..కావున రైతులు సమీప రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ను తక్షణం సంప్రదించాలన్నారు. లేదంటే ప్రభుత్వ పతకాలు వర్తించవు.అలాగే చీడ పీడలు ఉధృతి, లక్షణాలు సిఎల్ఎస్ (క్రాప్ లైఫ్ సిస్టమ్) అనే ఆప్ లో క్యాప్చర్ చేసి సర్వర్ కు పంపాలని కోరారు.పంట కోత ప్రయోగాలూ సకాలంలో శాస్త్రీయంగా నిర్వహించాలి.బీడు భూముల సాగుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సిబ్బందికి తెలిపారు.సదరు సిబ్బందితో కనీసం వారానికి ఒకసారి సమీక్షించాలి.అవసరమైన ఎరువులు అందుబాటులో వుంచడంజరుగుతుంది.రైతులు పాడిపంటలు మాసపత్రిక కు సం.నికి రు.300/- చెల్లించేలా చూసి సబ్స్క్రయిబ్ యించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి కే రమేష్ రెడ్డి, 10 రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన: ప్రతి ఒక్కరి బాధ్యత



కడప క్రైమ్,మేజర్‌న్యూస్ :కడప నగరంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ట్రాఫి క్ సీఐ డికే జావిద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా, మాదకద్రవ్యాల ప్రభావం గురించి అవగాహన కల్పించడానికి వాల్ పోస్టర్లు అంటించబడ్డాయి. ట్రాఫిక్ సీఐ డికే జావిద్ మాట్లాడుతూ, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. యువత మాదకద్రవ్యాల పై అధికంగా ఆధార పడుతున్నారని, దీనివల్ల సమాజంలో వివేకం కోల్పోతున్నారని తెలిపారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల పై పోస్టర్ల ద్వారా ప్రజలను అరికట్టడం ఆనందదాయకమైన అంశమని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సమ్మతిత పోలీస్ స్టేషన్లకు సమాచారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం ప్రతాప్ రెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు జూటూరు విజయ్ కుమార్, వసంత్, మాలకొండయ్య, సంపత్, అశోక్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# పాఠశాల గ్రౌండ్‌లో పరిశుభ్రత

## విద్యార్థుల ఆటలకు సౌకర్యం
## వ్యాయామ ఉపాధ్యాయురాలు శోభాదేవి..

వల్లూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని గంగాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆడుకునే ఆటస్థలం నందు పిచ్చి మొక్కలు ఎక్కువగా మలవడంతో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శోభాదేవి సొంత ఖర్చులు పెట్టుకొని డోజర్ ఏర్పాటు చేసి శనివారం గ్రౌండ్ పరిశుభ్రత చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు, పడిన వర్షాల వల్ల గడ్డి మొక్కలు ఎక్కువగా పెరగడంతో విద్యార్థులకు ఆటలకు ఇబ్బందికరంగా మారడంతో డోజర్ ద్వారా పరిశుభ్రత చేయడం జరిగిందన్నారు, స్థానిక గ్రామవాసి పెంచల్ రెడ్డి దగ్గరుండి గ్రౌండ్ పరిశుభ్రత పని చేపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టకు నిలువుటద్దం ఈ రోడ్డు

పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప రోడ్డు బెస్తవారిపల్లి సమీపాన ఉన్న జీ ఎంసి బాలయోగి గురుకుల పాఠశాల వద్ద ఉన్న ఈ రోడ్డుకు కంకర కొన్ని నెలలు గడిచిపోతున్నా పట్టించుకొనే నాథుడే లేడు అని వాహనదారులు వాపో తున్నారు, ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు అక్కడికి రాగానే వాహనం నడ పాలంటే భయపడి పోతున్నారు ,కారణం కంకరలో బండి జారీ కిందపడిపోయి గాయాలపాలు కావడంతో పాటు, ప్రాణా లు కోల్పోతామేమో అని బెంబేలెత్తి పోతున్నారు.ముఖ్యంగా బస్సులు లారీలు వంటి పెద్ద పెద్ద వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్ర వాహన దారులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బండి నడపాల్సి వస్తోంది అని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. బస్సులు లారీలు వెళ్ళేటప్పుడు దుమ్ము ఎక్కువగా పైకి లేయడంతో పాటు,లారీ, బస్సు టైర్ల కింద ఉండే కంకర రాళ్లు వేగంగా ఎగిరి వచ్చి తమకు తగులు తున్నాయి అని వాపోతున్నారు, ప్రమాదవశాత్తు ఆ రాళ్ళు తలకు తగిలి ప్రాణాలను కోల్పోతే తమ కుటుంబాలు రోడ్డున పడితే దానికి భాద్యులు ఎవరని ప్రశ్ని స్తున్నారు, దుమ్ము ధూళి, తమ కళ్ళలో పడడంతో తాము బండిపై నుండి కింద పడిగాయలపాలు అవుతున్నాము అని బాధను వెళ్లగక్కుతున్నారు, ఇప్పటికైనా సం బంధిత అధికారులు చొరవతో రోడ్డు బాగు చేయాలని ప్రజలు వాపోతున్నారు.





## ప్రభుత్వ నిబంధనలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు వర్తించవా..

### వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకులు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందులలో ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ రెండో శనివారం సెలవు అయినప్పటికీ ప్రభుత్వా నిబంధనలు విరుద్ధంగా స్కూలు నడపడం ఏంటని వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి,విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలన్నీ ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. విద్యాశాఖ పనిచేసే అధికారులు కూడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతూ నిబంధనలు సరిగ్గా అమలు చేయడం లేద న్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు విరామం లేకుండా పనిచేస్తున్నారని జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర పనులు ఇంటివద్ద కూడా చేస్తారని పేర్కొన్నారు. అధిక సిలబస్, హోం వర్క్ విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం సెలవును ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగ నాయకులు పాల్గొన్నారు.

## గంగం గణేశా సేవా సమితి నందు అలరించిన ఉట్టి కొట్టే కార్యక్రమం, కోలాట నృత్యం



జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్: జమ్మలమడుగు పట్టణం లోని నాగలకట్ట వీధిలో ఉన్న దయానంద స్కూల్ సందు వినాయక విగ్రహం దగ్గర వినాయక విగ్రహం దగ్గర మోరగుడి గ్రామంకు చెందిన పెద్దమ్మ తల్లి కోలాటం గ్రూప్ కోలాటం నృత్యంతో ప్రజలను అలరించినట్లు కోలాటం గ్రూప్ నాయకురాలు నవీన తెలిపారు. కార్యక్రమం నిర్వాహకులు గంగం గణేశా యూత్ అసోసియేషన్ ఏవన్‌బాయ్స్ తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో కోలాట బృందం వారు వివిధ గణేష్ పాటలకు నృత్యం ఆలపించారు. అనంతరం కోలాట బృందం వారికి, ప్రజలందరికీ వారికి అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరూ కోలాటం ఆలపించినటువంటి పెద్దమ్మ తల్లి గ్రూపుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం లో నాగలకట్ట యువకులు పాల్గొని కార్యక్రమాన్ని ఆహ్వాదంగా నిర్వహించారు.

## రగ్బీ సెలక్షన్‌కు సింహాద్రిపురం విద్యార్థులు ఎంపిక



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 13వ తేదీన 68వ ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి అండర్ 19 రగ్బీ సెలెక్షన్స్ గండి లోని గురుకుల పాఠశాలలో జరిగాయి. ఇందులో కడప జిల్లా రగ్బీజట్టుకు సింహాద్రిపురం శ్రీ వివేకానంద హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు టి. హరీష్, ఇ.ప్రవీణ్ ఎంపికై నారు. వీరు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కె.ఖాదర్ వలి, డైరెక్టర్ కె.ఎం. జాఫర్, పి.ఇ.టి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## ట్రిపుల్ ఐటీలో ఐబిఎం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

### ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఐబిఎం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంని నిర్వహించారు. ఇంజనీరింగ్ సెకండ్, థర్డ్, ఫోర్త్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. ఐటి విభాగంలో గత మూడు దశాబ్దాల కాలం నుంచి పూర్తి అనుభవం కలిగిన జీ. నాగరాజు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం ద్వారా విధ్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యత పెరుగుతుందని, ఇంటర్న్ షిప్, ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించడం జరుగుతుందని జీ.నాగరాజు వెల్లడించారు. ట్రైనింగ్‌లో విధ్యార్థులతో పాటు ఆయా ఇంజనీరింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు. ఐబిఎం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం విజయవంతం కావడంతో ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ సంద్రా, ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రత్నకుమారి, ప్లేస్మెంట్ అధికారి సుందర్, వినోద్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి చేతుల మీదుగా అన్నదానం



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: గణేష్ నవరాత్రులలో భాగంగా ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, కడప నగరంలోని పక్కిరపల్లెలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏకలవ్య వినాయక ఉత్సవాల్లో లడ్డు వేలం 1,08,000

### ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణ పల్లి రోడ్డు మారుతి హాల్ రోడ్డులో వెలసిన శ్రీ ఏకలవ్య వినాయక అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన లడ్డు వేలంపాటలో 1,08,000 వేల రూపాయలకు అమ్మకాపల్లి చెందిన పూజారి హర్ష వర్ధన్ రెడ్డి, కమతం మహీధర్. అనే వ్యక్తులు లడ్డు కైవసం చేసుకుని దేవుని మన్ననలను పొందాలని భక్తితో వేలంపాటలో పాల్గొని వినాయకుని సన్నిధికి ఆసిన్నులై లడ్డు దక్కించుకోవడం జరిగింది. వెళ్ళపు వర ప్రసాద్ ఆధ్వ ర్యంలో లడ్డును పూజారి హర్ష వర్ధన్ రెడ్డి, కమతం మహీధర్‌కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, అభిమానులు పాల్గొన్నారు. కార్య నిర్వహకులు కమిటీ సభ్యులు పెనుగొండ తరుణ్ చిన్న పెనుగొండ అరుణ్ కుమార్, కాకి వీరాంజనేయులు,నవీన్, మహేంద్ర, మహమ్మద్, సన్నీ, అత్తు, వంశీ, కార్తీక్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## వైసిపి నాయకుడు హనుమంత రెడ్డిని పరామర్శించిన ఎంపీ




పులివెందుల, మేజర్‌న్యూస్: కూటమి నేతల దాడిలో గాయపడ్డ హనుమంత రెడ్డిని పరామర్శించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. వాటిలో భాగంగా ఒక కేసు విచారణ కోసం కోర్టు కు హాజరు అయ్యి తిరిగి వెళ్తున్న పెద్దదండ్లూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు హనుమంత రెడ్డిపై కూటమి నాయకులు దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన హనుమంతరెడ్డిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈక్రమంలో పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని సిటీ న్యూరో కేర్ హాస్పిటల్‌లో ఈ రోజు ఉదయం చేర్పించారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న హనుమంతు రెడ్డిని పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కోర్టుకు హాజరై వస్తున్న వ్యక్తిపైనే దాడి చేశారంటే కూటమి నాయకులకు చట్టం పైన ఉన్న గౌరవం ఏ పాటిదో అర్థము అవుతోందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే కూటమి నాయకులు భవిష్యత్తులో తప్పక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో కులం, మతం, ప్రాంతం,పార్టీలకు అతీతంగా పనిచేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు టిడిపి, వైసిపిలు కృషి చేయాలి



కడప సిటి, మేజర్‌న్యూస్: ప్రతి ఎన్నికల సమయంలో వివాదాలు లేవనెత్తడం బిజెపి నైజమని ప్రముఖ సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఆరోపించారు శనివారం నగరంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సలావుద్దీన్ మాట్లాడారు బిజెపి తెలుపు తున్నట్టు 2013 సవరణ చట్టం అంత ప్రమాదకరమైతే మన రాష్ట్రంలో టిడిపి, వైసిపిలు సదరు చట్టం ద్వారా వారి హయాంలో ఎన్ని ఎకరాలు స్వాధీనం చేసుకు న్నారో ఒకసారి ఆలోచించాలని హితవు పలికారు. దేశ స్వాత త్ర్యం అనంతరం 1954లో జాతీయ స్థాయిలో వక్ఫ్ సంస్థను ఏర్పర్చి, వక్ఫ్ చట్టంను అమలులోకి తెచ్చింది అప్పటి కేంద్ర ప్రభుత్వమన్నారు తొలుత 1955 నుండి భూములను, ఆస్తులను సర్వే కమిషన్ అనేక పర్యాయంలు సర్వే జరుపుతూ సదరు కమిషన్ రిపోర్టు ఆధారంగా రాజ పత్రం (గెజిట్) ముద్రించడం జరుగు తుందని చెప్పారు వక్ఫ్ సవరణ చట్టం 20 24 బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి సదరు అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పరచిన కేంద్ర ప్రభుత్వం సవరణ కోసం పెట్టిన అంశాలను కూలం కుషంగా పరిశీలించి బిజెపి తెలుపుతున్న విధంగా 2013 వక్ఫ్ సవరణ చట్టం అంత ప్రమాదకరమా! లేదా ప్రతి ఎన్నికలకు ముందు ఏదో ఒక వివాదాస్పద అంశం లేవనెత్తి రాజకీయలబ్ధి పొందడమా అని ప్రశ్నించారు ఎన్నికల సమయంలో బిజెపికి పరిపాటిగా మారిందని ధ్వజమెత్తారు బిజెపి ఉచ్చులో చిక్కుకోకుండ ఉండేందుకు ఈ అంశాన్ని కూడా పరిశీలించాలని కోరారు తెలుగుదేశం అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్సిపి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిలు పార్లమెంట్ లోని ఇరుసభలలో ఉన్న తమ సభ్యులకు బిల్లును ఎదుర్కొనేలా చూసి మైనారిటీ ల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

## గజ వాహనంపై శ్రీ రంగనాథుడు



పులివెందుల, మేజర్ న్యూస్ : పులివెందులలో వెలిసిన శ్రీరంగనాథ స్వామి నూలు పూజ ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అలంకారాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమయ్య పల్లె కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆ పాఠశాలలో విద్యార్థులచే వెట్టి చాకిరి


## నిద్రావస్థలో ఉన్నతాధికారులు





ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: కోడూరు నియోజకవర్గం లోని మినీ గురుకులం కొన్ని నెలలుగా వంట మనుషులు లేకపోవడంతో పాఠశాలలోని విద్యార్థులను వంట, పని మనుషులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఉపాధ్యాయులు. ఎంతో కష్టపడి కూలి నాలి చేసి గిరి జనులైన ఆడపిల్లలను కొద్దో గొప్ప అయినా చదివిద్దామనే ఉద్దేశంతో, ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ ప్రతిరోజు కూలికి వెళుతూ తన పిల్లలు ఆ కష్టం పడకూడదని ఎక్కడెక్కడ నుంచో ఎస్టి బాలికలను పాఠశాలలో చేర్పించి మా పాప చదువుకుంటుంది అని వారి పని వారు చేసుకుంటుంటే, పాఠశాల వార్డెన్ మాత్రం వారిని వంట మనుషులుగా, పని మనుషులుగా తీర్చిదిద్దు ఉన్నా కూడా, పట్టించుకోని అధికారులు, వారం, వారం విసిటింగ్ అని, ఎస్టీ బాలికల అభ్యున్నతికి, వారి అభివృద్ధికి తోడ్పడుతున్నామని ప్రగల్బాల్ పలుకుతూ చాలా మంది అధికారులు పండగలకి, కొన్ని స్పెషల్ డేస్‌కి అక్కడే సెలబ్రేట్ చేస్తూ ఉంటారు. అయితే అవన్నీ కూడా వారి అభివృద్ధికి కాదు కదా వారు మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వట్లేదు. ఎవరైనా బయటికి చెబితే ప్రాణాలు తీస్తామని, ఎవరైతే బయటికి తెలియజేస్తారో వారిని స్కూల్ నుంచి పంపించి వేస్తామని, మేము చెప్పింది వేదం అని, పిల్లలని బానిసలుగా చేసి విద్యా బోధన చేయకుండా,పని భారం ఎక్కువ చూపించి పిల్లలను దేనికి పనికి రాకుండా చేస్తూ వారి భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఇది ఇప్పుడు కొత్తగా జరగడం లేదని, ఇదివరకే ఈ పాఠశాల మీద చాలా అభియోగాలు ఉన్నాయని, అధికారులను డబ్బుతో, మభ్య పెడుతూ వస్తున్నారని, గత శుక్రవారం వీఆర్వోతో కలిసి స్కూల్లో సందర్శించిన విలేకరులకు విస్తుపోయే నిజాలు తెలియడంతో పాటు స్కూలు హెచ్ఎం లేకపోవడంతో ఇన్చార్జి హెచ్ఎంను వివరణ అడగా తప్పు జరిగిందండి ఇంకెప్పుడు ఇలా జరగకుండా చూస్తాం, ఈ విషయం పేపర్లో రాకుండా చూడాలని బ్రతిమ లాడం కొస మెరుపు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల వార్డెన్ నుంచి పిల్లలను కాపాడి,త్వరితగతిన పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని దీనికి బాధ్యులైన ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేయడమే కాకుం డా తగిన శిక్ష వేయాలని, ఇటువంటివి ఇంకెప్పుడు తిరిగి మళ్లీ జరగ కుండా చూడాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథుని కళ్యాణం





పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందులలోనీ శ్రీ రంగనాథస్వామి ఆలయంలో శనివారం స్వామివారి నూలు పూజ ఉత్సవాలలో భాగంగా శ్రీరంగనాథ శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు నగరి కుమార్ రాజసింహ, ఫణి, శశిధర్, తదితరుల పాల్గొనగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చల్లా వంశీయుల ఆధ్వర్యంలో వారి సహాయ సహకారాలతో చల్లా చంద్ర శేఖర్, ఆదిలక్ష్మి దంపతులు కూనమనేని వెంకటరత్నం, సంగీత దంపతులు, చల్లా కృష్ణమూర్తి ఆదిలక్ష్మి దంపతులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని కళ్యాణాన్ని జరిపించారు. అంతకు మునుపు శ్రీ రంగనాథ స్వామి వారికి ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించి పులకించిపోయారు. సాయంత్రం శ్రీ రంగనాథ స్వామి వారిని గజవాహనంపై ఉంచి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. గజవాహనంపై అందంగా ముస్తాబు చేసి స్వామి వారిని తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ సుదీకర్ రెడ్డి ఈవో వెంకటరమణ, మాజీ చైర్మన్ ఓనిడా సుబ్బారెడ్డి శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి వెంకట నాగేంద్రప్రసాద్ , ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కాంబోజి మల్లికార్జున, రాంరెడ్డి తదితరులు, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా నాయకులు హాల్ గంగాధర్ ,చంద్రమౌళి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ,శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ఆర్యవైశ్య యువజన నాయకులు మేడం దినేష్ కుమార్ గుప్తా ,రంగా గుప్తా , నరసింహ గుప్తా ,పులివెందుల డిప్యూటీ సర్వేయర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం రంగనాయకులు పలువురు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు ఇటువైపు చూడండి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణపల్లి రోడ్డు శ్రీకర్ ఫంక్షన్ హాల్ వద్ద మ్యాన్ హెూల్ మూత పగిలిపోయింది మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి వెళ్లే రోడ్డులో సిమెంట్ రోడ్డు మార్గమధ్యంలో ఉన్న మ్యాన్‌హెూల్ మూత పగిలి కొద్ది రోజులు గడుస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిపై దృష్టి పెట్టాలని పాదచారులు, వాహన దారులు కోరుతున్నారు.

# రాహుల్ వ్యాఖ్యలు దేశ ప్రతిష్టకు దెబ్బ

## పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యలు దేశ ప్రతిష్ట దెబ్బతినేలా ఉన్నాయని బిజెపి నాయకులు పోతు గుంట రమేష్ నాయుడు తెలియజేశారు. శనివారం రాజం పేటలోని బిజెపి కార్యాలయంలో మాట్లా డుతూ అమెరికాలో వాషింగ్టన్‌లో పర్యటి స్తున్న విపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లా డుతూ దేశ సమగ్రతకు సమైక్యతకు దేశ ప్రతిష్ట దెబ్బతీయ విధంగా మాట్లాడటం చాలా విచార కర్ణమని వారన్నారు అలాగే దేశంలో సిక్కులు నెత్తిమీద తలపాగా పెట్టుకొని తిరిగే పరిస్థితులు లేదని వ్యాఖ్యానించడం చాలా సిగ్గుమాలిన చర్య 1984లో ఇంద్ర గాంధీ హయాంలో 3,000 మంది సిక్కులను ఊచ కోత పోసిన చరిత్ర మీది నరేంద్ర మోడీ పరిపాలనలో ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా సిక్కులు ఉన్నారని అలాగే ఎన్నికల వ్యవస్థ పైన మీరు విదేశాల్లో మాట్లాడడం చాలా విచారకర మని మన దేశ ప్రతిష్టను ఇనుప ఇనుముడిపించే విధంగా బయట దేశాల్లో వెళ్ళినప్పుడు మాట్లాడాలి కానీ ఇలా మీ స్థాయి మర్చిపోయి ఈ దేశ వ్యతిరేక శక్తుల అయినటువంటి వారితో మీరు మాట్లాడటం చేయి నాకు తొత్తులుగా ఈ దేశానికి వ్యతిరేకంగా అమెరికాలో తీర్మానం చేసిన ఆమరణ మీరు సమర్ధించడం అలాగే ఆర్ఎస్ఎస్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇవన్నీ చూస్తుంటే మీరు ఈ దేశ వ్యతిరేక శక్తులు పట్ల మీ విధానం అర్థం అవుతుందని అర్థమవుతుంది ఇప్పటికైనా ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు లేకపోతే కేంద్ర హెూంమంత్రి వారి పైన దేశద్రోహ చర్యలకు పాల్పడే విధంగా కేసు పెట్టాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బీజేవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యులు చంద్ర, బిజెపి నాయకులు నరేంద్ర పాల్గొన్నారు.

## నేటి నుండి ఉరుసు ఉత్సవాలు



రాయచోటి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం పాత రాయచోటిలో వెలసి ఉన్న హజరత్ జమాలుల్లా బాబా ఉరుసు మహెూత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి జరగ నున్నాయి. 15వ తేదీ ఆదివారం గంధం ఊరేగింపుతో ఉరుసు మహెూ త్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 16వ తేదీ సోమవారం మధ్యా హ్నం దర్గా ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరుగును.అదే రోజు సాయంత్రం ఉరుసు ఉత్సవం జరగనుంది. 17వ తేదీ మంగళవారం తహలీల్ ఫాతేహా కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగియనున్నాయి. ఉరుసు ఉత్సవాలకు హిందూ, మహమ్మదీయ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవీరెడ్డి




కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: కడప నగరంలో ఈ వారం ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డిలా పర్యటన విజయవంతమైంది. సందర్భంగా వారు కడప నగరంలో నీ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో రాజీవ్ మార్గ్ నుండి కోటి రెడ్డి సర్కిల్ వరకు జరిగే ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం కడప నగరంలో నీ రాజీవ్ పార్క్ రోడ్డు లో వి మార్ట్ ఎదురుగా రిథమ్ బేబీ వరల్డ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కడప నగరంలో నీ ఆర్ట్స్ కళాశాల లో 75 వ వార్షికోత్సవ మహెూత్సవంలో పాల్గొంటారు(వాసు) కడప నగరంలో నీ పక్కిరపల్లె లో వినాయకుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. కడప నగరంలో నీ సాయిపేట లో పోలేరమ్మ గుడి దగ్గర వినాయకుని విగ్రహం వద్ద అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు. కడప నగరంలో నీ హనుమప్ప వీధి అమ్మవారిశాల గ్రంథాలయం దగ్గర వినాయకుని విగ్రహం వద్ద పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.కడప నగరంలోని 28 వ దివిజ లో శారద నిలయం స్కూల్ వద్ద వినాయకుని విగ్రహం వద్ద పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ లోతేటి శివశంకర్, జెసి పాల్గొన్నారు.